# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 29-07-2025** **సమయం : 6.45 గంటలు**

# ముఖ్యాంశాలు

1. **ఆంధ్రప్రదేశ్ పెట్టుబడులకు అనుకూలమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు.**
2. **స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను ఆమోదించేలా కార్యాచరణ చేపట్టాలని తెలంగాణ మంత్రివర్గం నిర్ణయించింది.**
3. **ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించిన ఉపాధ్యాయులు- తల్లిదండ్రుల సమావేశం గిన్నిస్ రికార్డును నెలకొల్పిందని విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ వెల్లడించారు.**
4. **అన్నదాత సుఖీభవ కింద మూడు విడతల్లో రైతులకు ఆర్థికసాయం అందజేస్తామని ఆంధ్రప్రదేశ్ గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు.**
5. **గిరిజన సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క పేర్కొన్నారు.**

========================

ఆంధ్రప్రదేశ్ పెట్టుబడులకు అనుకూలమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. సింగపూర్ లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి ఏపీ-సింగపూర్ బిజినెస్ ఫోరం' తరఫున భారత పరిశ్రమల సమాఖ్య -సీఐఐ భాగస్వామ్య సమ్మిట్ రోడ్‌షోలో గత సాయంత్రం పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ, అమరావతి సంపద సృష్టించే నగరంగా మారనుందని చెప్పారు . రాష్ట్రంలో అంతరిక్ష, విమానయాన రంగాలలో పెట్టుబడులకు విస్తృత అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి పేర్కొంటూ,

వాయిస్ 35 సెకన్లు

-------------------------

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను ఆమోదించేలా కార్యాచరణ చేపట్టాలని తెలంగాణ మంత్రివర్గం నిర్ణయించింది. ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి అధ్యక్షతన హైదరాబాద్ లోని రాష్ట్ర సచివాలయంలో మంత్రివర్గం నిన్న సమావేశమై పలు నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. ఈ సమావేశ నిర్ణయాలను మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, కొండా సురేఖ పాత్రికేయులకు వెల్లడించారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని, బీసీలకు విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలియజేస్తూ,

వాయిస్ 27 సెకన్లు

అలాగే తెలంగాణలో రవాణాశాఖ అంతర్రాష్ట్ర చెక్‌పోస్టుల రద్దు, నగర పాలక సంస్థల్లో మైక్రోబ్రూవరీస్ ఏర్పాటుకు మంత్రి వర్గం ఆమోదం తెలిపిందని మంత్రి వివరించారు.

----------------------------

పాఠశాల విద్య నుండి ఉన్నత విద్య వరకు సమగ్ర మార్పులను తీసుకువచ్చే లక్ష్యంతో ప్రవేశ పెట్టిన జాతీయ విద్యా విధానం -NEP ఈ రోజుతో ఐదేళ్ళు పూర్తిచేసుకుంది. 2020, జూలై 29న కేంద్ర ప్రభుత్వం ఈ విధానాన్ని ఆమోదించింది. 21వ శతాబ్దపు అవసరాలకు తగినట్లుగా విస్తృత ఆధారిత, సరళమైన, బహుళ క్రమశిక్షణాయుత విద్య ద్వారా భారతదేశాన్ని విజ్ఞాన శక్తిగా మార్చాలనే లక్ష్యంతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆశయాలకు అనుగుణంగా జాతీయ విద్యావిధానాన్ని తీసుకువచ్చారు. ఈ విధానం ద్వారా భారత విద్యారంగంలో అనేక సంస్కరణలు చోటు చేసుకున్నాయి. కాగా ఢిల్లీలో జాతీయ విద్యా విధానం 2020 ఐదవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని అఖిల భారతీయ శిక్షా సమాగమం కార్యక్రమాన్ని కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ఈ రోజు నిర్వహిస్తోంది.

----------------------------

ఇది ఇలా వుండగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించిన ఉపాధ్యాయులు- తల్లిదండ్రుల సమావేశం అతిపెద్ద సమావేశంగా గిన్నిస్ ప్రపంచ రికార్డును నెలకొల్పిందని విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. ఈ గిన్నిస్ రికార్డు ఉపాధ్యాయులకు అంకితం అని సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా తెలిపారు. ఈ సమావేశంలో 5 లక్షల 34 వేల మంది తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారని చెప్పారు. విద్యార్థులు, పూర్వ విద్యార్థులతో ప్రత్యక్షంగా, పరోక్షంగా పాల్గొన్న వారితో సహా మొత్తం ఒక కోటి 50 లక్షల మంది భాగమయ్యారన్నారు. జాతీయ విద్యా విధానం ఐదవ వార్షికోత్సవం నేపథ్యంలో ముందు పేరెంట్ టీచర్ మీటింగ్ గిన్నిస్ రికార్డు సాధించడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు.

----------------------------

అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ కింద మూడు విడతల్లో రైతులకు 20వేల రూపాయల ఆర్థికసాయం అందజేస్తామని ఆంధ్రప్రదేశ్ గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. శ్రీకాకుళం జిల్లా పలాసలో మంత్రి నిన్న పర్యటించి స్థానిక నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. తొలి విడత కింద త్వరలోనే రైతుల ఖాతాల్లో 7వేల రూపాయలను జమ చేస్తామని మంత్రి ఈ సందర్భంగా తెలియజేస్తూ,

వాయిస్ 31 సెకన్లు

----------------------------

ఆంధ్రప్రదేశ్‌లో కానిస్టేబుల్ రాత పరీక్ష తుది ఫలితాలను హోం శాఖ మంత్రి వి. అనిత అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో ఈ రోజు విడుదల చేస్తారు. కాగా, కానిస్టేబుళ్ల నియామక ప్రక్రియను తాత్కాలికంగా ఆపివేయాలని గతంలో హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల నేపథ్యంలో ఫలితాలను నిలిపివేశారు. తాజాగా న్యాయ వివాదాలు పరిష్కారం కావడంతో ఫలితాలను ప్రభుత్వం విడుదల చేయనుంది .

----------------------------

గిరిజన సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి

అనసూయ సీతక్క తెలిపారు. హైదరాబాద్ లోని దామోదర సంజీవయ్య సంక్షేమ భవన్ లో 7వ గిరిజన సంక్షేమ సలహా మండలి సమావేశాన్ని నిన్న నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తో కలిసి మంత్రి సీతక్క పాల్గొన్నారు. అనంతరం సీతక్క పాత్రికేయులతో మాట్లాడుతూ... ఎస్టీలకు ప్రత్యేక కమిషన్ నియమించాలని, మైదాన ప్రాంతాల్లో సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ– ఐటీడీఏల ఏర్పాటుకు తీర్మానించామని తెలిపారు.

---------------------------

ప్రముఖకవి, జ్ఞానపీఠ్ పురస్కార గ్రహీత సింగిరెడ్డి నారాయణరెడ్డి జయంతి ఈరోజు. తెలుగు సాహిత్యానికి ఎనలేని సేవచేసిన ఆయన 1931 జులై 29వ తేదీన తెలంగాణలోని కరీంనగర్ జిల్లా హనుమాజీపేటలో జన్మించారు. తెలుగు చలన చిత్రాల్లోకూడా ఎన్నో పాటలను రచించిన ఆయనకు సాహిత్య అకాడమీ పురస్కారం, పద్మశ్రీ. కళాప్రపూర్ణ, పద్మభూషణ్ పురస్కారాలతోపాటు విశ్వంభర కావ్యానికి ప్రతిష్టాత్మకమైన జ్ఞానపీఠ్ పురస్కారం లభించింది.

---------------------------

ఆంధ్రప్రదేశ్, యానాం దిగువ ట్రోపో ఆవరణంలో నైరుతి, పడమటి దిశగా గాలులు వీస్తున్నాయని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ అధికారి ఎమ్.వెంకట్రావు తెలియజేస్తూ...

వాయిస్..17 సెకన్లు

మరోవైపు.. తెలంగాణా వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. మరో నాలుగు రోజులపాటు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

---------------------------

వచ్చే నాలుగేళ్లలో అర్హులైన ప్రతి ఒక్కరికి పక్కా ఇల్లు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ గృహ నిర్మాణ శాఖామంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గంలో ఇళ్ళ నిర్మాణాలు, ఇళ్ల పట్టాలు, తదితర అంశాలపై అధికారులతో మంత్రి నిన్న సమీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు చొప్పున స్థలాలు మంజూరు చేసి నిర్మాణానికి 2 లక్షల 50 వేల రూపాయల చొప్పున ప్రభుత్వం నగదు మంజూరు చేస్తుందని స్పష్టం చేశారు.

---------------------------

అంతర్జాతీయ చదరంగ సమాఖ్య –ఫిడే ప్రపంచ మహిళల చెస్ ఛాంపియన్ షిప్ ను భారత క్రీడాకారిణి దివ్య దేశ్ ముఖ్ గెలుచుకున్నారు. జార్జియాలోని బటుమిలో నిన్న జరిగిన మ్యాచ్ లో ఆమె తన ప్రత్యర్థి కోనేరు హంపీపై విజయం సాధించారు. ఫైనల్స్ లో వీరిద్దరిమధ్య జరిగిన తొలి ర్యాపిడ్ టైబ్రేకర్ డ్రాగా ముగియగా.. రెండవ ఆటలో మొత్తం 75 ఎత్తుల్లో దివ్య విజయం సాధించారు.

======================